క్లుప్తంగా

బీసీ కమిషన్ సభ్యులకు సన్మానం

భువనగిరిటౌన్ : బీసీ కమిషన్ సభ్యులుగా ఎంపికైన రాపోలు జయప్రకాశ్, రంగు బాలలక్ష్మిలను సోమవారం హైదరాబాద్‌లోని బీసీ కమిషన్ కార్యాలయంలో సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీ కిరణ్‌కుమార్ రెడ్డి , విప్ బీర్ల ఐలయ్యలు పాల్గొని వారిని సన్మానించారు.

మీడియా అకాడమి చైర్మన్‌ను కలిసిన ఎమ్మెల్యే



సన్మానిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

మోత్కూరు: తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమి చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డిని హైదరాబాద్‌లో సోమవారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ కలిశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు.

గీత కార్మికులు లైసెన్స్ తీసుకోవాలి

భువనగిరి క్రైం : తాటి చెట్లు ఎక్కే గీత కార్మికులు తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలని ఎక్సైజ్ సీఐ నరేందర్ అన్నారు. మండలంలోని బీఎన్ తిమ్మాపురం గ్రామ కల్లుగీత కార్మికులకు సోమవారం ట్యాపింగ్ టెస్ట్ నిర్వహించారు. ఆ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ గణేష్ కానిస్టేబల్ ప్రసాద్, కిరణ్, గీత కార్మిక సంఘం అధ్యక్షులు దంతూరి వెంకటేష్ గౌడ్, మేడబోయిన శివానంద్, నకిరెకంటి నర్సింహ, దంతూరి ఈశ్వరయ్య, డొంకెన ప్రభాకర్, నకిరేకంటి బాలయ్య, శ్రీను గౌడ్, నకిరేకంటి శ్రీను, డొంకెన విమలాకర్, అశోక్ గౌడ్ పాల్గొన్నారు.

మైక్‌సెట్ బహూకరణ

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం గ్రామంలో యంగ్ స్టార్ యూత్ సంఘానికి సోమవారం ఆ గ్రామానికి చెందిన సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు కోక భిక్షం రూ.40 వేల విలువ గల మైక్‌సెట్‌ను బహూకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చాతరాశి అంజయ్య, గ్రామ పెద్దలు సి.హెచ్.చంద్రయ్య, ఎం.డి.నూర్‌మహ్మద్, ఎం.డి.జహంగీర్, సాదుల వెంకటయ్య, దయ్యాల సోమయ్య, యువజన సంఘం సభ్యులు సాదుల మచ్చగిరి పాల్గొన్నారు.

పాఠశాలకు కార్పెట్స్ అందజేత

పట్టణంలోని అంగడిబజార్ ప్రాథమిక పాఠశాలకు ఆ పాఠశాల పూర్వ విద్యార్థి, రిటైర్డ్ ఉపాధ్యాయుడు అవిశెట్టి అవిలుమల్లు రూ.10 వేల విలువైన కార్పెట్స్‌ను సోమవారం ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజిడి రవీందర్‌రెడ్డికి బహూకరించారు. ఈ కార్యక్రమంలో సంతోష్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ చాగోని సత్యం గౌడ్, కొణతం నాగార్జున్‌రెడ్డి, ఉపాధ్యాయులు బి.హన్మంతు, లలిత, జ్యోతి, మోహనాచారి, ఉమ, యాదగిరి పాల్గొన్నారు.

నాగినేనిపల్లిలో వైద్యశిబిరం

బొమ్మలరామారం : మండలంలోని నాగినేనిపల్లిలో బీబీనగర్ ఏయిమ్స్ ఆధ్వర్యంలో సోమవారం హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఆయుష్ విభాగం డాక్టర్ కె. ప్రియాంక మహిళలకు రక్త హీనత నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.గర్భిణులకు మహిళలకు రక్త హీనత, థైరాయిడ్ పరీక్షలు నిర్వహించి పలువురి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది శిరీష, నరేష్, నవీన్, అంగన్‌వాడీ టీచర్ సుమలత, మంజుల పాల్గొన్నారు.

ఆలయ హుండీ లెక్కింపు

వలిగొండ : మండల కేంద్రంలోని శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయం లో గల హుండీని సోమవారం లెక్కించారు. నాలుగు నెలలకు గాను రూ.60వేల హుండీ ఆదాయం వచ్చినట్లు ఆలయ కమిటీ చైర్మన్ బోళ్ల రాం చంద్ర తెలిపారు. హుండీ లెక్కింపులో ఆలయ కమిటీ సభ్యులు కంకల కృష్ణయ్య,బత్తిని సహదేవ్, ఎమ్మె మల్లేశం, పబ్బు స్వామి గౌడ్, కాసుల వెంకన్న గౌడ్, బత్తిని సైదులు గౌడ్, పోలెపాక భిక్షపతి పాల్గొన్నారు.

బోరు మోటారు ప్రారంభం

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామంలో ఎమ్మెల్యే వేముల వీరేశం నిధులతో వేయించిన బోరు మోటారును సోమవారం స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్‌రెడ్డి నాయకులు గోశిక కొండల్‌రెడ్డి, మిర్యాల శంకరయ్య, తాటి భిక్షపతి, రావిటి రమేష్, వనం వెంకటేశం పాల్గొన్నారు.

కూలిన పెంకుటిల్లు పరిశీలన

యాదగిరిగుట్ట రూరల్: గత కొద్ది రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు మండలంలోని మల్లాపురం గ్రామానికి చెందిన ఒగ్గు శ్రీశైలం పెంకుటిల్లు కూలిపోయింది. సమయంలో కుటుంబ సభ్యులు ఎవరూ ఇంట్లో లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. తహసీల్దార్ వెంకటేశ్వర్లు కూలిన ఇంటిని పరిశీలించి వివరాలను తెలుసుకున్నారు. ఆయన వెంట ఆర్ఐ విజయసింహారెడ్డి, కర్రె వీరయ్య, పేదోళ్ల ఐలయ్య, ఒగ్గు శ్రీను పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

వలిగొండ : ఈ నెల 10,11 తేదీల్లో సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించనున్న బైక్ ర్యాలీకి సంబంధించిన కరపత్రాలను సోమవారం మండలంలోని సుంకిశాల గ్రామంలో ఆ పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, ఈర్లపెల్లి ముత్యాలు , కొండే కిష్టయ్య, పైళ్ల ఉపేందర్ రెడ్డి, మంగ బాలయ్య పాల్గొన్నారు.

ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు



ఆలేరు రూరల్: కాళోజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్, కమిషనర్,అధికారులు



యాదగిరిగుట్ట ఎంపీడీఓ కార్యాలయంలో కాళోజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ నవీన్ కుమార్

ఆలేరు రూరల్: ఆలేరు మున్సిపాలిటీ కార్యాయయంలో సోమవారం ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, కమిషనర్ కె.లక్ష్మి, వైస్ చైర్మన్ మాధవివెంకటేష్, మేనేజర్ శారద, సిబ్బంది పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: యాదగిరిగుట్ట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం కాళోజీ జయంతిని నిర్వహించారు. తెలంగాణ ప్రాంతానికి ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నవీన్ కుమార్, సూపరింటెండెంట్ ఆర్.వెంకటరమణ, పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): తెలంగాణ మాతృ భాషా దినోత్సవం సందర్భంగా కవి కాళోజి నారాయణరావు జయంతిని సోమవారం ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంతో పాటు పల్లెర్ల, కొరటికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ బొడిగె రమేష్, పీఆర్ ఏఈ సునిత, హెచ్‌ఎంలు డి.వెంకన్న, కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అడ్డగూడూరు: మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతిని నిర్వహించారు. ఎంపీడీఓ శంకయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఆర్‌డీఓ సురేష్, సూపరింటెండెంట్ పి.దేవేందర్, ఎంపీఓ ప్రేమలత, సిబ్బంది పాల్గొన్నారు.

మహోన్నత వ్యక్తి కాళోజీ

రామన్నపేట: ప్రజల గొడవను తన గొడవగా భావించి కవిత్వాన్ని కొనసాగించిన కాళోజీ నారాయణరావు మహోన్నత వ్యక్తి అని రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాహత్‌ఖానం తెలిపారు. కాళోజీ జయంతిని పురస్కరించుకొని సోమవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలుగు విభాగం అధ్యక్షుడు డాక్టర్ తండు కృష్ణకౌండిన్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అధ్యాపకులు డి.కిషన్, డాక్టర్ పి.వెంకటేశ్వర్‌రావు, డాక్టర్ లక్ష్మీనీలిమ, డాక్టర్ జేసీ బాబు, డాక్టర్ జి.సునీత, ఎం.అనిత, డాక్టర్ రత్న మంజుల, డాక్టర్ వెంకట్‌గౌడ్, డాక్టర్ పి.బ్రహ్మం, డాక్టర్ ఎం.రవిందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఆత్మకూరు(ఎం): ఎంపీడీఓ కార్యాలయంలో..

మోత్కూరు : మండల కేంద్రంలో కాళోజీ నారాయణరావు జయంతిని సోమవారం బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివక్ష ఎక్కడ ఉన్నా వ్యతిరేకించిన గొప్ప వ్యక్తి కాళోజీ నారాయణరావు అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి నాయకులు కలిమెల నర్సయ్య, లెంకల వేణు, పగిడిపెల్లి నరేంద్రచారి, చిర్రబోయిన కొమురయ్య, బుంగ నవీన్, వల్లాల నర్సింహ్మా, గుంటి సంజీవ, బొల్లెపల్లి వీరేష్, ఉప్పలయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్, ప్రజా భారతి ఆధ్వర్యంలో..

మోత్కూరు మున్సిపల్ కార్యాలయంలో, ప్రజా భారతి, గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో కాళోజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్, ప్రజా భారతి అధ్యక్షులు డి.అరవిందరాయుడు, ప్రధాన కార్యదర్శి గుమడెల్లి వెంకన్న, ప్రతినిధులు తొగిటి మనోహరాచారి, వారాల యాదగిరి, సజ్జనం మనోహర్, కాంబోజు మహేందర్, తొర్ర ఉప్పలయ్య, మర్రి జయశ్రీ, రాంప్రసాద్, బోల్ల హన్మంతు, బయ్యని వెంకటేశ్వర్లు, చేపూరి అనిల్, వీరవెల్లి ప్రవీణ్, గ్రంథాలయ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోమటి మత్స్యగిరి, గ్రంథాలయ ఇన్‌ఛార్జి చిలుకమర్రి బాబుచారి, కోమటి జనార్దన్, కళ్యాణ్, జంగ నర్సయ్య, శ్రీనివాస్, నరేష్ పాల్గొన్నారు.



మోత్కూరు : కాళోజీ నారాయణరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

గుండాల : మండల కేంద్రంలో ప్రజా కవి కాళోజీ నారాయణరావు జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి కె.శామిల్, ఎంపీడీఓ దేవిక, సీనియర్ అసిస్టెంట్ దేవేందర్, ఏఎస్ఓ శ్రీనివాస్, ఏపీఓ ఇమ్మాన్యూయల్, టీఏలు సోమయ్య, పల్లవి పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాళోజీ నారాయణరావు జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఇమ్మడి దశరథ గుప్తా, హజ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎం.డి.షర్ఫోద్దిన్, అన్నెపర్తి యాదగిరి, పి.అయిలయ్య, అంజయ్య, ప్రశాంత్, శ్రీనివాస్, ఉపేందర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



రామన్నపేట : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..

బొమ్మలరామారం : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం ప్రజా కవి కాళోజీ నారాయణరావు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాజా త్రివిక్రమ్, ఎంపీఓ మాలి, ఏఈఈ చక్రధర్, సూపరింటెండెంట్ జ్ఞాన ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంతో పాటు గుజ్జ గ్రామాల్లో సోమవారం కాళోజీ నారాయణరావు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ యన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

యాదాద్రిలో ఎమ్మెల్యే పూజలు



ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డికి లడ్డూ అందజేస్తున్న ఈఓ భాస్కర్‌రావు

యాదగిరిగుట్ట: యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి సోమవారం తన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. గర్భాలయంలోని స్వయంభూ, ప్రతిష్ఠా అలంకారమూర్తులను దర్శించుకుని, ముఖ మండపంలో సువర్ణ పుష్పార్చన మూర్తుల చెంత అష్టోత్తర పూజలు నిర్వహించారు. శ్రీస్వామిని దర్శించుకున్న ఆయనకు అర్చకులు వేద ఆశీర్వచనం చేయగా, ఈఓ భాస్కర్‌రావు లడ్డూ ప్రసాదం అందజేశారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తాం

భువనగిరి రూరల్ : మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ బాలుర డిగ్రీ కళాశాలను భువనగిరి నుంచి తరలిస్తున్న స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోకపోవడాన్ని నిరసిస్తూ మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించనున్నట్లు బీజేవైఎం మండల అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. మండలంలోని బస్వాపురం గ్రామంలో నిర్వహించిన బీజేవైఎం మండల శాఖ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో భువనగిరి సిద్దు, వర్రె మహేష్, నూనె బాలకష్ట, ముదిగొండ మహేష్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

భువనగిరిటౌన్ : మిషన్ భగీరథ పథకంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. సోమవారం సీఐటీయూ కార్యాలయంలో మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ సమావేశం నిర్వహించారు. యూనియన్ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ శ్రీను అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు చిరుమల శ్రీను, ఉగ్గి బాలరాజు ,సంపత్ కుమార్ , కుమార స్వామి, పంబేర ఉపేందర్ ,మహేష్ , చంద్రయ్య పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

అడ్డగూడూరు : మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఆదివారం అధికారులు మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు. మండలంలోని 17 గ్రామ పంచాయతీల పరిధిలో చేపట్టిన పనులపై సమీక్ష నిర్వహించారు. టీఏ ల నుంచి రూ. 2573, ఈసీ నుంచి రూ. 565, సీఓ నుంచి రూ.857 , పంచాయతీ కార్యదర్శి నుంచి రూ. 6550, ఫీల్డ్ అసిస్టెంట్లు నుంచి రూ. 415లు మొత్తం రూ. 10960 రికవరీ చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి అదనపు డీఆర్‌డీఓ సురేష్ హాజరై మాట్లాడారు. ఉపాధి హామీ పథకం పనుల నిర్వహణలో అలసత్వం వహించే ఫీల్డ్ అసిస్టెంట్ల , టీఏ, ఈసీలపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మండల ఎంపీడీఓ శంకరయ్య అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ విజిలెన్స్ మేనేజర్ ఆధిత్య, అంబుడ్స్ మెన్ వీరమల్లు, ఎంపీఓ ప్రేమలత, ఎస్ఆర్‌పీ స్వామి, టీఏలు అశోక్, వెంకట్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



ఉపాధిహామీ పనులపై నిర్వహించిన సామాజిక తనిఖీలో పాల్గొన్న అధికారులు

మావోకు ఘన నివాళి

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో సోమవారం ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో మావో వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం పట్టణ కార్యదర్శి పగుడాల శివ, లక్ష్మీనారాయణ, వీరేంద్ర, బిల్లు, మణికంఠ, భాస్కర్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు రూరల్: ఆలేరు పట్టణ కేంద్రంలోని సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో సోమవారం మావో వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి భిక్షపతి, డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, నాగరాజు, నేరేడు స్వామి, పంజాల మురళి, బీరయ్య, శ్రీను, యాకయ్య, కొమురయ్య, శంకర్ పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి : మావో చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు



వాహనాలు తనిఖీ చేస్తున్న ఏసీపీ మధుసూదన్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది

చౌటుప్పల్ రూరల్: వాహనదారులు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని చౌటుప్పల్ ఏసీపీ పటోళ్ల మధుసూదన్‌రెడ్డి అన్నారు. సోమవారం పంతంగి టోల్‌ప్లాజా వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరుకు రవాణా ముసుగులో గంజాయి, డ్రగ్స్ తరలిస్తే జైలు జీవితం తప్పదన్నారు. జాతీయ రహదారిపై తనిఖీలను ముమ్మరం చేయాలని పోలీసులను ఆదేశించారు. ఈ తనిఖీల్లో చౌటుప్పల్ సీఐ మన్మథకుమార్, ఎస్సై లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ ఏఎస్ఐ కాట్రగడ్డ శ్రీనివాస్‌కు సన్మానం

చౌటుప్పల్ : ఇండియన్ పోలీస్ అవార్డు అందుకున్న పట్టణ కేంద్రానికి చెందిన ట్రాఫిక్ ఏఎస్ఐ కాట్రగడ్డ శ్రీనివాస్‌ను పట్టణ కేంద్రంలోని విద్యానగర్‌కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు, కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మండలోజు సుభాష్‌చారి, ప్రధానకార్యదర్శి ముత్యాల హన్మంతరెడ్డి, ప్రతినిధులు డిల్లీ శంకర్‌రెడ్డి, వనం రాజు, ఎం.ప్రభాకర్‌చారి, బొడ్డు సంజీవరెడ్డి, డి.భూపాల్‌చారి, దాడి సురేందర్‌రెడ్డి, వి.నర్సింహ రెడ్డి, బైరు కృష్ణ, సదానందచారి, నాగభూషణ్‌చారి, దాసోజు సంపూర్ణచారి, పర్వతాలు యాదవ్, ముద్దం సత్తయ్య, దండెం సత్తిరెడ్డి, బత్తుల శంకర్, కొయ్యడ వెంకన్న, సుంచు రాజు, కొర్పూరి గోపాల్, పూర్ణచందర్‌రావు, సూర్యనారాయణ, రాజేందర్‌రెడ్డి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

విష జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

వలిగొండ : విష జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎన్సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ సుమన్ కల్యాణ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జంగాలకాలనీలో విష జ్వరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమలతో వ్యాప్తిచెందే మలేరియా, డెంగ్యూ వంటి విష జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటేనే విష జ్వరాలకు దరిచేరవన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీనివాస్, వైద్య ఆరోగ్య సిబ్బంది శౌరి, వెంకటేశ్వర్లు, బాబు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

చౌటుప్పల్ : పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యతని తంగడపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ చింతకింది కాటంరాజు అన్నారు. స్థానిక తెలంగాణ బాలికల గురుకులంలో స్థానిక పీహెచ్‌సీ ఆధ్వర్యంలో సోమవారం వైద్యశిబిరం నిర్వహించారు. విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సరోజమ్మ, హెల్త్ సిబ్బంది పద్మ, పారిజాత, శ్రీనివాస్, శశికళ, మంగ, ఉపాధ్యాయులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

చౌటుప్పల్ రూరల్ : కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని తుప్రాన్‌పేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఏ సమస్య ఉన్న పరిష్కరించడానికి కాంగ్రెస్ కార్యకర్తలు ముందుండాలన్నారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పీటీసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి,మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య,సింగిల్‌విండో వైస్ చైర్మన్ చెన్నగొని అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

గణపయ్యకు ప్రత్యేక పూజలు.. అన్నదానాలు

భువనగిరి : గణేశ్ నవరాత్రోత్సవాలలో భాగంగా పట్టణంలో ఏర్పాటు పలు గణపతి మండపాల వద్ద గణేశ్ ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. గంజ్ ఏరియాలో బజరంగ్ వ్యాయమశాల ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుడికి ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోరింకల శివశంకర్,ముత్యాలు, లక్ష్మీనారాయణ, రాము, సీతారాంరెడ్డి, ఎండి నజీర్, వాజీద్, బాలరాజు, అమర్, అంజనేయులు, భాస్కర్ పాల్గొన్నారు.

పట్టు వస్త్రాలు అందజేత..

భువనగిరి గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలోవ పట్టణంలోని వివిధ వినాయక మండపాల వద్ద స్వామి వారికి పట్టు వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి అధ్యక్షుడు రత్నపురం శ్రీశైలం, గౌరవ సలహాదారులు దేవరకొండ నర్సింహ్మాచారి,పట్నం కపిల్, ప్రధాన కార్యదర్శి రోజు, చందు, కృష్ణచారి, ఉపాధ్యక్షుడు సురేష్, నాగరాజు, ప్రేమ్‌కుమార్,కొండల్, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : గణేశ్ నవరాత్రుల్లో భాగంగా మండలంలోని పలు మండపాల వద్ద సోమవారం ప్రత్యేక పూజలు, అన్నదానాలు నిర్వహించారు. నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద చెరుకు నవీన్, జితేందర్‌రెడ్డి సహకారంతో మహాన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు గునిగంటి రమేష్, ఉత్సవకమిటీ అధ్యక్షుడు శెట్టి శ్రీనివాస్, బొడిగె లింగం, డబ్బీకార్ సాహేశ్, సోను, గునిగంటి వెంకటేశ్, కీర్తి సంజీ, ముప్పిడి శ్రీను తదితరులు పాల్గొన్నారు. అలాగే వీబీపీ, బోధి ధర్మ యోగా అండ్‌హెల్త్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్బన్‌బ్యాంకు చైర్మన్ తడక రమేశ్, తడక వెంకటేశం, గౌరీశంకర్, కర్నాటి గణేశ్, పాలాది సాయి, బోధిధర్మ యోగ అసోషియేషన్ అధ్యక్షుడు సీత భాస్కర్, కొయ్యడ సంధ్య, చింతకింది కిరణ్, చింతల రామకృష్ణ, కేమ విష్ణుమూర్తి, మల్లేశ్ పాల్గొన్నారు.

వివిధ రూపాల్లో గణనాథులు

మండలంలోని కప్రాయపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన మండపంలో రాముడి ఆకారంలో ఉన్న గణనాథుడు నెలకొల్పారు. ఈ గణపతి విగ్రహం పలువురిని ఆకట్టుకుంది. పట్టణ కేంద్రంలోని 101 యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 22 అడుగులు, 51 కిలోల లడ్డూ, నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో 18 అడుగుల భారీ గణేశ్ విగ్రహాలు పట్టణంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

ఆత్మకూరు(ఎం): మండలంలో నెలకొల్పిన గణనాథులకు సోమవారం గణేశ్ ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఏనుగు ఇంద్రారెడ్డి కాలనీలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు.



బొమ్మలరామారం :బోయిన్‌పల్లిలో నెలకొల్పిన గణపతి వద్ద పూజలుచేస్తున్న ఎమ్మెల్యే ఐలయ్య



భూదాన్‌పోచంపల్లి : అన్నదానం చేస్తున్న నేతాజీ యువజన సంఘం సభ్యులు



భువనగిరి : భజరంగ్ వ్యాయామశాల ఆధ్వర్యంలో నెలకొల్పిన గణపతి వద్ద పూజలు చేస్తున్న భక్తులు



ఆత్మకూరు(ఎం): ఏనుగు ఇంద్రారెడ్డి కాలనీలో అన్నదానం చేస్తున్న గణేశ్ భక్తులు

సంక్షిప్త సమాచారం

కోతుల బెడదను అరికట్టాలని వినతి

మోత్కూరు : మండలంలో కోతుల బెడదను అరికట్టాలని కోరుతూ బీజేపీ మున్సిపల్ శాఖ అధ్యక్షుడు పోచం సోమయ్య సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన గ్రీవెన్స్‌డేలో కలెక్టర్ హన్మంతు కే జెండగేకు వినతి పత్రం అందజేశారు. కోతులు గుంపులుగా వచ్చి భయాందోళనకు గురి చేస్తున్నాయన్నారు.

పైప్‌లైన్ పనులు నిలిపివేయాలి

చౌటుప్పల్ రూరల్: గ్రామ పంచాయతీల నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా డిబీస్ పరిశ్రమ వేస్తున్న మంచినీటి పైప్‌లైన్ పనులను వెంటనే నిలిపివేయాలని సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు తడక మోహన్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. అనుమతులు తీసుకోకుండా పైప్‌లైన్ వేస్తున్న అధికారులు పట్టించుకోకపోవడం లేదన్నారు.

టీపీసీసీ అధ్యక్షుడిని కలిసిన నాయకులు

మోటకొండూర్: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమితులైన మహేష్ కుమార్ గౌడ్‌ను సోమవారం మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు సంజీవరెడ్డి, పైళ్ల సుధాకర్‌రెడ్డి, పన్నాల ప్రతాప్‌రెడ్డి, క్యాసగల్ల చందు, శివరాత్రి మత్స్యగిరి, భైరపాక నర్సింగ్ పాల్గొన్నారు. టీపీసీసీ అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ నియమాకంపై హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ నాయకులు సోమవారం మండల కేంద్రంలో బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో లోడె మల్లేష్ గౌడ్, ఉప్పలయ్యగౌడ్, తండ రాములు గౌడ్, వంగాల స్వామిగౌడ్, దూడల కొమురయ్యగౌడ్, గడ్డం జహంగీర్ ఉన్నారు.

టీసీ కమిషన్ చైర్మన్‌కు సన్మానం

రామన్నపేట : బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్, కమిషన్ సభ్యుడు రాపోలు జయప్రకాష్‌ను సోమవారం టీపీసీసీ మాజీ కార్యదర్శి గోదాసు పృథ్వీరాజ్, మాజీ ఎంపీటీసీ ఎండీ రెహాన్‌లు కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు.

బైక్ ర్యాలీని జయప్రదం చేయాలి

అడ్డగూడూరు : బునాదిగాని కాల్వను పూర్తి చేసి గోదావరి జలాలు అందించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన బైక్ ర్యాలీని జయప్రదం చేయాలి సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దారి పాండు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆ పార్టీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బుర్ర అనిల్ కుమార్, శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

రామన్నపేట : ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గుండాల సత్యనారాయణ కుటుంబానికి మండలంలోని కక్కిరేణి గ్రామానికి చెందిన 2006 – 07 ఎస్సెస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థులు అండగా నిలిచారు. సోమవారం రూ. 45,600ల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో కన్నెబోయిన లింగస్వామి, పరమేష, అంకిరెడ్డి ఉపేందర్, పోలగోని జానీ, సుధాకర్, పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రానికి చెందిన దుంప ఎల్లయ్య సోమవారం మృతి చెందింది. కాగా కేహెచ్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబానికి రూ. 5వేల ఆర్థికసాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు. ఉప్పలపహాడ్‌కు చెందిన గుమ్మడవెల్లి రజనీకాంత్ మృతి చెందాడు. కేహెచ్‌ఆర్ ఫౌండేషన్ సహకారంతో మాజీ సర్పంచ్ గుమ్మడవెల్లి మల్లయ్య రూ. 10వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సుంచు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

భువనగిరిటౌన్ : ప్రతిఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీఓ శాగంటి శైలజ అన్నారు. సోమవారం భువనగిరి ప్రాజెక్ట్ పరిధిలోని యూసుఫ్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర ఉర్మిళ, అంగన్‌వాడీ టీచర్ అలివేల తదితరులు పాల్గొన్నారు.

గోదావరి, కృష్ణా జలాల సాధన కమిటీ ఎన్నిక



మల్లేశం

భువనగిరి రూరల్: గోదావరి, కృష్ణా జలాల సాధన వేదిక భువనగిరి మండల కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. మండల కన్వీనర్‌గా ఏదునూరి మల్లేశం, కో కన్వీనర్లుగా గునుగుంట్ల శ్రీనివాస్, బొల్లెపల్లి కుమార్, జిట్ట అంజిరెడ్డి, కొండాపురం యాదగిరి, గుండెనబోయిన దానయ్య, కమిటీ సభ్యులుగా ఏదునూరి వెంకటేశం, కడారి కృష్ణా, గంగనబోయిన పాండు, బొల్లెపల్లి పరమేష్, తోటకూరి మల్లేశం, ముత్యం ప్రకాష్, ఎల్లంల ఐలయ్య, కొల్లూరి సిద్ధిరాజు, సింగిరెడ్డి భూపాల్ రెడ్డి, రాసాల శ్రీశైలం, ఐతరాజు కిష్టయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మోడల్ స్కూల్ తనిఖీ



విద్యార్థులతో మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి శామిల్

గుండాల : మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌ను, కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయాన్ని మండల ప్రత్యేకాధికారి కె.శామిల్ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించారు. మెనూను సక్రమంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఎంపీడీఓ దేవిక, ఏఎస్ఓ శ్రీనివాస్ పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.